నేర్పించింది రాధికే! అందుకే నాకు రాధికంటే ప్రేమ. అసలు ప్రేమ ఏమిటో కూడా తెలియ జెప్పిందీ. ఆవిడే!!....నిజం! వెన్నెలా! నీకు తెలుసో....తెలీదోగానీ....నాకు బ్రతకడంలో కలలు కనడం నేర్పింది ఆమే....!"

"నాకప్పుడప్పుడూ అనిపించేది ఆ భగవంతుడే గనక ఎదురొచ్చి నీకీ ప్రపంచంలో ఏం కావాలని అడిగితే ఓసారి భగవంతుణ్ణి చూసి పిచ్చిగా గొంతెత్తి నవ్వాలని వుండేది. లేక పోతే....రాధికే నాకు ప్రపంచం అయినప్పుడు ఇంక నేనేం కోరుకుంటానని....?"

క్షణం ఆగి చటుక్కున నవ్వాడతను. వెన్నెల ఉలిక్కిపడింది. అతనెందుకు నవ్వేడో వెన్నెల కర్థం కాలేదు.

"ఇప్పుడనిపిస్తోంది. నిజంగా భగవంతుడలా నన్నడిగినప్పుడు నేనలా ప్రవర్తించకుండా వుండాలని! గర్వంగా ఎదురు చెప్పకూడదని! కనీసం 'రాధికను నాకు దూరం చేయకు స్వామీ' అనయినా బ్రతిమాలాలని!" అంటూ అతను తలొంచుకున్నాడు.

అతనలా కన్నీరు కార్చటం వెన్నెలకి బాధ కలిగించింది.

"మీరిలా క్రుంగిపోవటం బాగో లేదు. మీకింతకన్నా ఏం చెప్పను?" అన్నది.

అతను కన్నీళ్ళు నిండిన కళ్ళని ఎత్తి వెన్నెలకేసి చూసేడు వెన్నెలకి సిగ్గేసింది. తలతిప్పి చుట్టూ చూసింది.

"నాకు వేళయింది. మళ్ళీ కలుస్తాను. ఇలాగే రేపు! సెలవ్" అంటూ లేచి ఆకుల్లోంచి చంద్రుడికేసి వెళ్ళిపోయింది వెన్నెల.

మర్నాడు.

మబ్బు కమ్ముతున్నప్పుడు.

అసలు రావలసిన వేళకన్నా




కోసం తనాతన్ని పెళ్ళి చేసుకుందనీ చెప్పింది. మొన్నెప్పుడో నేనుపట్నం వెళ్ళినప్పుడు సుస్వరంలో కాబట్టి చలపతికి తగ్గ యినందుకు పెళ్ళి చేసుకోవలసి వొచ్చిందనీ పశ్చాత్తాప పడింది.

'నువ్వు నమ్మవుగానీ వెన్నెలా! రాధిక ఇవాళ ఎంత బాధ పడిందనీ? నిజానికి చలపతిని పెళ్ళి చేసుకున్నదన్నమాటే గాని, నామీదే తన ప్రేమ వుందనీ, తన జీవితకాలం నా జీవనాలోనే గడుపుతామనీ తన ఆలోచన అట. నిజంగా నాకే జాలేసింది. అప్పట్లో ఆ పరిస్థితుల్లో ఎవరయినా అంతే చేసేవారేమో! ఏమో ఏమిటి? నేనయితే అలాగే చేసేవాణ్ణి! రాధిక నన్ను కాదని చలపతిని పెళ్ళి చేసుకోవటం తప్పనిసరయింది. అందుకు నేనిప్పుడు బాధ పడటంలేదు ..."

వెన్నెల నిశ్చేష్టితయ్యింది.

అతను చెప్పుకుపోతున్నాడు.

"మొదట నేను నమ్మలేదుతే! కాని నిజంగా నామీద తనకి ప్రేమ వున్నట్టూ, అందుకు నిదర్శనంగా తనని తాను సమర్పించుకునేందు కివాళ ఈ కాలవొడ్డుకి వొస్తానంది.

"నిజం వెన్నెలా! ఇన్ని సంవత్సరాలుగా నేను ఎన్ని సార్లనుకున్నాను- రాధిక యవ్వనంతో ఆడుకోవాలనీ. రాధిక మనసులో నిలిచిపోవాలనీ, రాధికలో లీనమయిపోవాలనీ! నా ఈ కలలన్నీ ఇవాళ ఈ కాల్వవొడ్డున ఈ వెలుగులో తీరుతాయి. రాధిక నాకోసం ఇంకాసేపట్లో ఇక్కడికి వొస్తుంది. నీకు రాధికను పరిచయం చేస్తానుగా? చూద్దువుగాని! విన్నటి వరకూ పొది కాకుండా పోయిందన్న అందం ఇంకాసేపట్లో నా చేతిలో గులాబీ పువ్వయి పోతుంది. పిచ్చెక్కి రాధికను మోహావేశంతో కౌగలించుకుంటాను. ఈ లోకంలో నా జీవితానికల్లా ఎక్కువయిన ఆనందాన్ని ఈ రాత్రి అనుభవిస్తాను. ఆమె యవ్వనాన్ని మధువులా తాగేస్తాను. నన్ను నమ్ము వెన్నెలా! నేనంటం కాదుగాని ...చూస్తావుగా ..."

నవ్వుతున్న అతణ్ణి చూస్తుంటే వెన్నెలకి పిచ్చెక్కిపోయేలా అనిపించింది. అటూ ఇటూ చూసింది. అడ్డు వొస్తూన మబ్బుని చూసి వెన్నెల చటుక్కున లేచి చంద్రుడికేసి పరిగెత్తి వెళ్ళిపోయింది.

ఎందుకీ మబ్బు తునక అడ్డు తొలగనంతకాసేపు అతని గురించి కన్నా ఆమె గురించి-రాధిక గురించి ఆలోచించాలనిపించింది.

"అగ్నిసాక్షిగా పవిత్రంగా పెళ్ళాడిన భర్తను కాదని. తన సర్వస్వం, తన స్త్రీత్వం అర్పించిన భర్తను కాదని మనోహరుడికి దాసోహం అనేందుకు సిద్ధపడిన ఆమెను తప్పకుండా చూడాల"నిపించింది వెన్నెలకి!

మబ్బుతెర తొలగినప్పుడు రాధికను చూడాలని అత్యంతాతృతతో నేలకేసి పరుగెత్తి వెళ్ళి. కాలవొడ్డున అతనామెని గొంతు నులిమి చంపుతూండటం కనిపించి ఆశ్చర్యపోయింది వెన్నెల!

***